క్లుప్తంగా

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లేష్



నియామకపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

అడ్డగూడూరు : మండల పరిధిలోని వేల్దేవి గ్రామానికి చెందిన రోద్ద మల్లేష్‌ను కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యదవ్ పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మందుల సామేల్‌ను పుష్పగుచ్ఛం అందజేశారు.

బీఎస్పీ జిల్లా సహాయ కార్యదర్శిగా వీరస్వామి



గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామిని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ప్రవీణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా ప్రాంగణం పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, సీపీఎం శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనర్సయ్య, పసనాది పరమేష్, బాబు, కిష్టయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, మధు, శేషన్, సల్మాన్, రాజు, గంధమాల రమేష్, వడ్డే జగదగ్ని, చిట్యాల యాదగిరి, బాలయ్య, రాఘవ పాల్గొన్నారు.

టెంటు సామగ్రి అందజేత

రాజాపేట : మండల కేంద్రంలోని 6వ వార్డు కాలనీవాసులకు సోమవారం వార్డు సభ్యుడు కోయ మధు టెంటు సామగ్రిని బహూకరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు కోయ ఉపేందర్, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ జాన్, రమేష్, సంగ్గ అంజి, కోయ రాజు, కమలాకర్, యాకూబ్, భాగ్య, నాగమ్మ, జానమ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో ఎనిమిది కాళ్ల గొర్రె పిల్ల జననం



ఎనిమిది కాళ్లతో జన్మించిన గొర్రె పిల్ల

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో సోమవారం ఓ వింత ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని సీతానగర్ కు చెందిన కదారి వీరేశం అనే గొర్రెల కాపరి మందలో ఓ గొర్రె సోమవారం 9 గంటలకు 8 కాళ్ల గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. ఆ గొర్రెపిల్ల వెంటనే మృతి చెందింది. వింత గొర్రె పిల్లను చూడడానికి పలువురు తరలివచ్చారు. జన్యుపరమైన లోపంతో అప్పుడప్పుడు ఇలాంటి ఘటనలు జరుగుతాయని చర్చించుకుంటున్నారు.

తిమ్మాపురంలో కాలభైరవ హోమం

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో వల్దాస్ రాజు సన్నిదానంలో సోమవారం కాలభైరవ హోమం తిరుపతి ఆచార్య కష్టానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, నవగ్రహ, సుదర్శన హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున స్వాములు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు .

యువత క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సోమిరెడ్డి

ఆత్మకూరు(ఎం): యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగరాజుపల్లిలో వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కావటి స్వామి, ఎడ్ల రఘుపాల్‌రెడ్డి, దుర్గం యాదమల్లు, ఎడ్ల జాన్‌రెడ్డి, అంబోజు అంజయ్య, ఇంజమూరి శంకర్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మృతి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌కు చెందిన ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు రవ్వ వేణుకుమార్ (48) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. వేణు మృతిపట్ల ఫొటోగ్రాఫర్లతోపాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి : అక్షింతలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు



రాజాపేట : రఘునాథపురంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న రామభక్తులు



ఆలేరురూరల్ : మైత్రికాలనీలో అక్షింతలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరు : అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు



బీబీనగర్: అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలోని వార్డుల్లో ఇంటింటికి సోమవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరిగె శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం ప్రతి ఒక్కరి హిందువు కల అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, ఎం.మహేష్, కటకం రాజు, బందెల సుభాష్, రాజు., తోట మల్లయ్య, సముద్రాల కల్పన, పల్లా మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, చిన్ను పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల సంయోజక్ కె.మహేందర్, సహ సంయోజక్ జక్కా మోహన్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఎడ్ల రాము, రాపాక శంకర్, దొంతుల శ్రీనివాస్, పాల్కం శివకుమార్, జినుకల దశరథ, గొడుగు చంద్రమౌళి పాల్గొన్నారు.

గడపగడపకు అయోధ్య శ్రీరాముడి అక్షింతలు

రాజాపేట : అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. మండలంలోని రఘునాథపురంలో రామభక్తులు అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో పాటు ఆహ్వాన పత్రిక, హనుమాన్ ధ్వజం, చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్, గ్రామ సంయోజక్ బిజ్జాల ఈశ్వర్, సహ సయోజక్ కటుకం గణేష్, భక్తులు రాచకొండ స్వామి, గంజి పాండు, వల్లకాటి బాబూరావు, బోగ పాండు, తమ్మలి విజయ్, బూరెల శ్రీనివాస్, శ్రీరాముల హరి, తేజ, శనిగల రవిశర్మ చంద్రశేఖర్ శర్మలు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : అయోధ్య భవ్య రామ మందిరం అక్షింతల కలశం, కరపత్రాలను సోమవారం అల్లందేవిచెర్వు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం , కంచనపల్లి గ్రామాల్లో సోమవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంయోజక్ మురళి, మనోహర జగన్నాథ, వెంకటన్న, కంబాల మల్లేష్, తోట సుజాత , మెట్టు కవిత , కొమ్మిడి జ్యోతి, స్వరూప, బెల్లంకొండ యాదయ్య, సోమిరెడ్డి మాదవరెడ్డి, అఖిల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. స్థానికంగా ఉన్న మద్దెలమ్మ దేవి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు, జిల్లా గో రక్ష ప్రముఖ్ బల్లా దుర్వాసులు, పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, సంజయ్, ఇడెం సాయి, తుమ్మ లక్ష్మీనారాయణ, జగదీశ్, వనం కృష్ణ, రామకృష్ణ, బోనగిరి యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సూరారం శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం అయోధ్య రామమందిర అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలబోయిన అండాలు, ఆలయచైర్మెన్ రామ్మూర్తి, జింకల శ్రీను, దోమల ముత్తయ్య, మునుకుంట్ల వెంకన్న, నీల యాదయ్య, దేవరపల్లి క్రిష్టారెడ్డి, భూమా సైదులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి చేరిన అయోధ్య అక్షింతలను సోమవారం గ్రామంలోని మంగళ వాయిద్యాలు, భజన సంకీర్తనలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మిపద్మావతి, సర్పంచ్ సుదర్శన్, హర్షవర్ధన్‌రెడ్డి, అచ్చయ్యగౌడ్, వెంకటేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లిలో ఈ నెల 6న నిర్వహించనున్న అయోధ్య శ్రీరాముడి అక్షింతల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ పంజాల సుమతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



సంస్థాన్‌నారాయణపురం : అల్లందేవిచెర్వులో అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు



అడ్డగూడూరు : చౌల్లరామారంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న మహిళలు



రామన్నపేట : సూరారంలో..

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

మోత్కూరు : బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మోత్కూరులోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఆ సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్, పార్లమెంట్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ పడి ఐక్యతతో విజయం సాధించినప్పుడే రాజ్యాధికారం దిశగా అడుగులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, గుండగోని రామచంద్రు, ఎడ్ల శ్రీనివాస్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బుర్ర సంతోష్, బొడ్డుపల్లి మైసయ్య, వంగరి రాములు, చిలుకమర్రి బాబుచారి, చిర్రబోయిన కొమురయ్య, అన్నెపు నర్సింహ, మెంట నగేష్, లోడె రాజు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



మోత్కూరు : అన్నదానం చేస్తున్న నాయకులు

మోత్కూరు : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని కోరుతూ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్‌రావు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, మలిపెద్ది రజిత, మాజీ జెడ్పీటీసీ కొమ్ము సత్యనారాయణ, సర్పంచ్‌లు పైళ్ల విజయనర్సిరెడ్డి, నిమ్మనగోటి జోజి, నారగోని అంజయ్య, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, కారుపోతుల వెంకన్న, నాయకులు పుట్ట గిరీష్, వేల్పుల రమేష్, గుండిగ జోసఫ్, మండల కార్యదర్శి రాచ కొండ బాలరాజు గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, పోలినేని ఆనందమ్మ, ఎం.డి.అయాజ్, చిత్తలూరి హన్మంతరావు, ఈదుల రమేష్, పన్నాల శ్రీనివాసరెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, పట్వారి అంజయ్య, జనార్దన్, రాజేష్, రవి, సోమనర్సమ్మ, అంజయ్య, నిమ్మల శ్రీనివాస్, గూడెపు నాగరాజు, కొణతం సత్తయ్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసిన నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సామ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

దంతూరి సత్తయ్యకు సన్మానం

వలిగొండ : ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికామ్ అడ్వైజరి బోర్డు మెంబర్ గా మండల కేంద్రానికి చెందిన దంతూరి సత్తయ్యగౌడ్‌ను నియమిస్తూ సోమవారం బీజేపీ కేంద్ర కమిటీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్ గౌడ్ , రాచకొండ కృష్ణ, శిలోజు శ్రీరాములు, మైసోల్ల మత్యగిరి , మారోజు అనిల్ కుమార్, వీరాచారీ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయంలో మహా పడిపూజ



భువనగిరి : అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ నిర్వహిస్తున్న గురు స్వాములు



ఆలేరురూరల్ : అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్య ప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మహాపడి పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ అయిత రాములు,కార్యవర్గ స భ్యులు రాములు,ఉపేష్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం రూ.7. 50లక్షల విరాళాన్ని అందజేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని శాంతినగర్‌లో గురు స్వామి యాట శివ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈరసారపు యాదగిరిగౌడ్, ఎంపీటీసీ అరె ప్రశాంత్, గురు స్వామి యాట కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం అయ్యప్ప భక్తుడు చేరాల లింగస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎన్నం శివకుమార్, బొడిగె బాబు, రేపాక జగన్, తండ వెంకటేశం,కీర్తి సంజీవ, వెంకటేశ్, శెట్టి శ్రీనివాస్, తండ రమేశ్, అరవింద్, భాస్కర్, మణి, సందీప్, సైదులు పాల్గొన్నారు.

మత్స్యగిరి ఆలయానికి పోటెత్తిన భక్తులు



వలిగొండ : క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహా స్వామి ఆలయానికి సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణం అంతా జన సంద్రం తో నిండిపోయింది. ఆలయంలో నూతన సంవత్సర సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, బాత రాజు ఉమా బాల నర్సింహ, బోల్ల లలిత శ్రీనివాస్, తుమ్మల యూగందర్ రెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, చేగూరి మల్లేశం,పాశం సతి రెడ్డి,కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కేశిరెడ్డి నీరజా వెంకటేశ్వర్ రెడ్డి,బెలిద నాగేశ్వర్ ,పసల విజయ్, కుందారపు కొమురయ్య, సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, సురేష్,కనకాల కిష్టయ్య, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సోమవారం ఎస్సై ప్రభాకర్, ఏఎస్సై శ్యామ్ సుందర్ రెడ్డిలు కలిసి సన్మానించారు.

పలు ఆలయాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పూజలు



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కూర వెంకటేశం, సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ పాల్గొన్నారు.

సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ శాలిని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్, ముసలి ఉదయకుమార్ రెడ్డి, రావి సురేందర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగాలపల్లి రవి కుమార్, బర్రె జహంగీర్, తోటకురి వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీ పారిజాత శంకర్ బాబు, కృష్ణా రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేశం, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మోటకొండూర్ : గురుకుల పాఠశాలలో హ్యాపీ న్యూ ఇయర్ ఆకారంలో విద్యార్థులు

సాక్షినెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ఎదుట వివిధ రకాల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రజాప్రతినిధులకు పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న మహిళలు



యాదగిరిగుట్ట రూరల్: మాసాయిపేటలో..



అడ్డగూడూరు : కస్తూరిబా పాఠశాలలో ..

క్యాలెండర్ ఆవిష్కరణ



తుర్కపల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజాపేట : మండల కేంద్రంలోని సాక్షి పాత్ర మినిస్ట్రీస్ మిరాకిల్ ప్రేయర్ చర్చిలో సోమవారం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను నిర్వాహకులు పాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్తేరు, రేచల, దివాకరు, ప్రమోద్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, మేఘన, సంకీర్తన, స్టాలిన్, విలియం పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ చెక్కల మల్లేశం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాండుయాదవ్, రమేశ్, నరేశ్, బాలక్రిష్ణ, రాజు, కన్నారెడ్డి, భోనగిరి రాజు, మహేశ్, దుర్గయ్య, నర్సింహులు, కొంతం శ్రీనివాస్, నర్సింహులు, సత్తయ్య పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కుంభం

భువనగిరిటౌన్ : సీఎం రేవంత్ రెడ్డి ని సోమవారం భువనగిర ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అదజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే కుమార్తె, కుమారుడు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కసిరెడ్డి నారాయణ రెడ్డి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కసిరెడ్డి నారాయణ రెడ్డి

భువనగిరిటౌన్ : సీఎం రేవంత్ రెడ్డిని ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ లో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జానారెడ్డిని కలిసిన వర్రె వెంకటేశ్వర్లు



జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వర్రె వెంకటేశ్వర్లు

హాలియా : రాష్ట్ర సమాచార మాజీ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు జానారెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భజన సామగ్రి బహూకరణ

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం భజనమండలి భక్తులకు సోమవారం ఎస్ఆర్ఐ సుజిత్–అఖిల దంపతులు భజన సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, రమేష్, మల్లేశం, యాదగిరి, రవి, రామలింగం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు సన్మానం

రామన్నపేట : మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే వీరేశంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సింహ రెడ్డి, ఎండీ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ జమీరొద్దీన్, రామిని రమేష్,సాల్వేరు లింగం, భాస్కర్, ఎరమేష్,గొలుసుల ప్రసాద్, మోటె రమేష్, ప్రవీన్‌కుమార్, ఆర్.అనంతకుమార్, బట్టె సంతోష్, రవి పాల్గొన్నారు.

భువనగిరి క్రైం : నూతన సంవత్సరం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి ఏసీపీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీఐ సుధీర్, కృష్ణ, సత్యనారాయణ, ఎస్ఐలు సంతోష్ కుమార్, యుగెందర్ గౌడ్ పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏసీపీ

నేడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాక

ఆత్మకూరు(ఎం): ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం మండల కేంద్రానికి రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.